# జిల్లా కలెక్టరు, నల్లగొండ గారి ఉత్తర్వులు
# సమక్షము: డా!! గౌరవ్ ఉప్పల్, ఐ.ఏ.ఎస్.
# జిల్లా కలెక్టరు, నల్లగొండ.

**నెం : హెచ్5/ 2377 /2017** **తేదీ :11.05.2017**

విషయము : తెలంగాణ రాష్ట్ర మూడవ అవతరణ ఉత్సవాలు 2017 – నల్లగొండ జిల్లాలో సంబరాల నిర్వహణకు కమిటీల ఏర్పాటు – ఉత్తర్వులు జారీ.

సూచన : 1. ప్రభుత్వ మెమో నం. 245/సి.ఏ./2016, తేదీ 16.05.2016
2. డైరెక్టరు, భాషా & సంస్కృతిక శాఖ, హైదరాబాదు గారి లేఖ సంఖ్య బి1/411/2017, తేది: 13.04.2017.

***-

## ఉత్తర్వులు :

పై సూచనల ప్రకారము తెలంగాణ రాష్ట్ర మూడవ అవతరణ ఉత్సవాల నిర్వహించడానికి ప్రభుత్వము ద్వారా ఆదేశాలు జారీ చేయడమైనది. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లాలో 02.06.2017 తేదీన తెలంగాణ రాష్ట్ర రెండవ అవతరణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి దిగువ తెలిపిన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ కమిటీలు నిర్వహించవలసిన విధివిధానాలను కూడా తెలియపరచనైనది. ఆయా కమిటీలు తాము చేయబోయే కార్యక్రమాల వివరాలు మరియు అవసరమైన నిధుల గురించి తేది:-22.05.2017లోపు ఆర్గనైజింగ్ కమిటీకి ఆమోదము నిమిత్తము సమర్పించాలి.

I. **ఆర్గనైజింగ్ కమిటీ :**

| | |
|---|---|
| ఛైర్మన్ | జిల్లా కలెక్టరు |
| వైస్ ఛైర్మన్ | జిల్లా పోలీసు సూపరింటెండెంట్ |
| వైస్ ఛైర్మన్ | జిల్లా జాయింట్ కలెక్టరు |
| సభ్యులు | జిల్లా రెవిన్యూ అధికారి, |
| | జిల్లా వ్యవసాయాదికారి, |
| | సిఈఓ, జిల్లా పరిషత్, |
| | డి.ఆర్.డి.ఓ., |
| | జిల్లా పంచాయితీ అధికారి, |
| | డిఎంహెచ్ఓ,& డి.సి.హెచ్.ఎస్. |
| | జిల్లా పౌరసరఫరాల అధికారి, |
| | ఆర్డిఓ, నల్లగొండ, |
| | జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి, |
| | ఛైర్మన్, రెడ్ క్రాస్ సొసైటీ, నల్లగొండ. |

వివిధ కమిటీల నిర్వహణకు సంబంధించి విధివిధానాలను ఖరారు చేస్తూ ఆయా కార్యక్రమాల నిర్వహణకు సబ్ కమిటీలు సమర్పించిన బడ్జెట్టును ఆమోదించి నిధులు విడుదల చేస్తారు. అన్ని కమిటీలు నిర్వహించవలసిన బాధ్యతలను సమీక్షించి పర్యవేక్షిస్తారు.

## II. అవార్డుల కన్సాలిడేషన్ కమిటీ :

| | |
|---|---|
| ఛైర్మన్ | జిల్లా సంయుక్త కలెక్టరు |
| సభ్యులు | జిల్లా రెవిన్యూ అధికారి, |
| | జిల్లా వ్యవసాయాదికారి, |
| | జిల్లా సంక్షేమాదికరి, (స్త్రీ, శిశు & వయోవృద్ధులు) |
| | జిల్లా విద్యాశాఖాధికారి, |
| | జిల్లా పంచాయితీ అధికారి, |
| | పిడి, మెప్మా |

రాష్ట్ర ప్రభుత్వం 25 రంగాలలో నిష్ణాతులకు ఒక్కొక్కరికి రూ.51,116/- (అక్షరాల యాభై ఒక్క వేయి నూట పదహారు రూపాయలు) బహుమతిగా ఇవ్వాలని నిర్ణయించింది. దీని ప్రకారం ఈ క్రింద తెలిపిన అధికారులకు ఆయా రంగాలలో దరఖాస్తులు స్వీకరించవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ దరఖాస్తులను పరిశీలించి కమిటీ వారు ఒక్కొక్క విభాగంలో ఐదు దరఖాస్తులకు మించకుండా అవార్డు ఎంపిక కమిటీకి తేది: 25.05.2017లోపు అందజేయాలి.

| విభాగము | అధికారి |
|---|---|
| ఉత్తమ రైతు | జిల్లా వ్యవసాయాదికారి |
| ఉత్తమ ఉపాధ్యాయుడు | జిల్లా విద్యాధికారి |
| ఉత్తమ అంగన్వాడీ వర్కర్ | జిల్లా సంక్షేమాదికరి, (స్త్రీ, శిశు & వయోవృద్ధులు) |
| ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగి | జిల్లా రెవిన్యూ అధికారి |
| ఉత్తమ సామాజిక సేవకుడు | జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, (డి.ఆర్. డి. ఓ) |
| ఉత్తమ వైద్యుడు | జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, &<br>జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి |
| ఉత్తమ ఎన్‌జిఓ | జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, (డి.ఆర్. డి. ఓ) |
| ఉత్తమ క్రీడాకారులు | జిల్లా క్రీడాభివృద్ధి అధికారి |
| ఉత్తమ సాహిత్యవేత్త<br>(కవి, రచయిత-పద్య,గద్యము)<br>(తెలుగు, ఉర్దూ) | జిల్లా విద్యాధికారి |
| ఉత్తమ కళాకారులు (నాట్యము, గానము, సంగీతము, శిల్పము, చిత్రలేఖనము) | డిపిఆర్ఓ |
| ఉత్తమ వేదపండితులు | అసిస్టెంట్ కమిషనర్, దేవాదాయ శాఖ |
| ఉత్తమ అర్చకుడు | అసిస్టెంట్ కమిషనర్, దేవాదాయ శాఖ |
| ఉత్తమ పాత్రికేయుడు | డిపిఆర్ఓ |
| ఉత్తమ మండలం | సిఈఓ, జిల్లా పరిషత్ |
| ఉత్తమ మున్సిపాలిటీ | పిడి, మెప్మా |
| ఉత్తమ గ్రామ పంచాయితీ | జిల్లా పంచాయితీ అధికారి |
| ఉత్తమ శాస్త్రవేత్త | జేడి, అగ్రికల్చర్ |
| ఉత్తమ వ్యాపారవేత్త | జిఎం, డిఐసి, & ఈఈ, కాలుష్య నియంత్రణ మండలి |
| ఉత్తమ న్యాయవాది | జిల్లా న్యాయమూర్తి |
| ఇతర రంగాలు | జిల్లా రెవిన్యూ అధికారి. |

## III. ఆహ్వాన కమిటీ :

| | |
|---|---|
| ఛైర్మన్ | జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, (డి.ఆర్. డి. ఓ) |
| సభ్యులు | ఆర్‌డిఓ, నల్లగొండ, |
| | డిపిఆర్‌ఓ, |
| | పి.డి. హౌసింగ్, |
| | మున్సిపల్ కమీషనర్, నల్లగొండ, |
| | తహశీల్దార్, నల్లగొండ. |

ఆహ్వాన పత్రికలు తయారు చేసి, జిల్లాలోని అందరు ప్రజాప్రతినిధులకు, అధికారులకు, పురప్రముఖులకు అందజేయాలి. అలాగే వేడుకలో పాల్గొనడానికి విచ్చేయు గౌరవ ప్రజాప్రతినిధులను, అతిధులను, కళాకారులను మరియు ఇతర ప్రముఖులను సాదరంగా ఆహ్వానించి సముచిత ఏర్పాట్లు చేయవలెను.

## IV. లాజిస్టిక్స్(ఏర్పాట్లు) కమిటీ :

| | |
|---|---|
| ఛైర్మన్ | ఆర్‌డిఓ, నల్లగొండ |
| సభ్యులు | కార్యనిర్వాహక ఇంజనీరు, ఆర్&బి, నల్లగొండ, |
| | ఎస్ఈ, టిఎస్ఎస్‌పిడిసిఎల్, |
| | ఈఈ, మున్సిపాలిటీ, |
| | పోలీస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్, |
| | కమీషనర్, నల్లగొండ మున్సిపాలిటీ, |
| | జిల్లా ఉద్యానవన & పట్టు పరిశ్రమల శాఖ అదికారి |
| | తహసీల్దారు, నల్లగొండ. |

వేడుకలు నిర్వహించే అమరవీరుల స్తూపం, పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ మరియు ఎన్‌జి కళాశాల మైదానంలో అన్ని ఏర్పాట్లు చేయాలి. ముఖ్యంగా అమరవీరుల స్థూపం వద్ద పుష్పాలంకరణ మరియు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో అతిథులు ఆసీనులు కావడానికి ఏర్పాట్లు చేయాలి. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు తగిన స్టేజి, లైటింగ్, సౌండ్ సిస్టమ్, కుర్చీలు, మంచినీటి వసతి వంటి ఏర్పాట్లు చేయాలి. అన్ని ప్రాంతాలలో చక్కటి పుష్ప మరియు విద్యుత్ దీపాల అలంకరణ చేయాలి.

## V. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కమిటీ :

| | |
|---|---|
| ఛైర్మన్ | జిల్లా వ్యవసాయాదికారి |
| సభ్యులు | జిల్లా విద్యాశాఖాధికారి, |
| | ఆర్‌డిఓ, నల్లగొండ, |
| | డిపిఆర్‌ఓ, |
| | జిల్లా విద్యాదికారి, |
| | ఉపవిద్యాధికారి, నల్లగొండ, |
| | ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్వశిక్షా అభియాన్. |

ఉదయం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో మరియు సాయంత్రం ఎన్‌జి కళాశాల మైదానంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు ఖరారు చేసి ఆయా కళాకారులకు తెలియజేయాలి. ఉదయం కార్యక్రమాలలో పాఠశాల విద్యార్థులకు ప్రాధాన్యతనిస్తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి.

## VI. మిఠాయిలు మరియు పండ్ల పంపిణీ కమిటీ :

| | |
|---|---|
| ఛైర్మన్ | జిల్లా పౌరసరఫరాల అధికారి |
| సభ్యులు | డిఎం&హెచ్ఓ, |
| | జిల్లా విద్యాశాఖాధికారి, |
| | డిఎం, సివిల్ సప్లైస్, |
| | డిడి, సాంఘిక సంక్షేమం, |
| | జిల్లా గిరిజానాభివృద్ధి అధికారి, |
| | జిల్లా సంక్షేమదికారి, |
| | ఏడి, వికలాంగుల సంక్షేమం, |
| | జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి. |

జిల్లాలోని అన్ని అనాధ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు మరియు సంక్షేమ వసతి గృహాలలో ఉన్నవారికి మిఠాయిలు మరియు పండ్లు పంపిణీ చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేయాలి. అన్ని అనాధ శరణాలయాల్లో మధ్యాహ్నం మాంసాహార భోజనం అందించాలి.

## VII. స్టాల్స్ ఏర్పాటు మరియు ఆస్తుల పంపిణీ కమిటీ :

| | |
|---|---|
| ఛైర్మన్ | జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, (డి.ఆర్. డి. ఓ) |
| సభ్యులు | ఆర్డిఓ, నల్లగొండ, |
| | మున్సిపల్ కమీషనర్, నల్లగొండ, |
| | జిఎం, డిఐసి, |
| | ఈడి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, |
| | తహాశీల్దార్, నల్లగొండ. |
| మండల స్థాయి | అందరు తహసీల్దార్లు, |
| పోటీల నిర్వహణ | అందరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, |
| కొరకు | అందరు మండల విద్యాధికారులు, |
| | అందరు శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారులు (సిడిపిఓ లు) |

అన్ని ప్రభుత్వ శాఖల ప్రచార నిమిత్తం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో స్టాల్స్ ఏర్పాటు చేసి, ఆయా శాఖల పథకాల వివరాలను తెలియపరిచే ఏర్పాట్లు చేయాలి. వివిధ పథకాలలో లబ్దిదారులకు ఆస్తుల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి. అలాగే శాఖల అభివృద్ధి శకటాల ప్రదర్శనకు ఏర్పాట్లు చేయాలి.

## VIII. క్రీడల నిర్వహణ కమిటీ (పురుషులు) :

| | |
|---|---|
| ఛైర్మన్ | జిల్లా క్రీడాభివృద్ధి అధికారి |
| సభ్యులు | జిల్లా విద్యాశాఖాధికారి, |
| | జిల్లాలోని అందరు ఆర్డిఓలు, |
| | జిల్లాలోని అందరు మున్సిపల్ కమీషనర్లు. |

పురుషులకు కబడ్డీ, ఖో-ఖో, మరియు వాలీబాల్ అంశాలలో పోటీలు ఉంటాయి. మండల స్థాయి పోటీలు 26.05.2017న, డివిజన్ స్థాయి పోటీలు 29.05.2017న మరియు జిల్లా స్థాయి పోటీలు 31.05.2017న నిర్వహించాలి. జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసీల్దార్లు, మండల విద్యాధికారులు మరియు సిడిపిఓలు మండల స్థాయిలో నిర్వహించే పోటీలకు ఏర్పాట్లు చేయాలి. డివిజన్ స్థాయిలో నిర్వహించే పోటీలకు సంబంధిత ఆర్డిఓలు ఏర్పాట్లు చేయాలి.

## IX. క్రీడల నిర్వహణ కమిటీ (మహిళలు) :

| | |
|---|---|
| ఛైర్మన్ | డి.ఆర్.డి.ఓ |
| సభ్యులు | జిల్లా సంక్షేమాదికారి |
| | జిల్లాలోని అందరు సిడిపిఓలు |

మహిళలకు ముగ్గులు మరియు మ్యూజికల్ ఛైర్స్ అంశాలలో పోటీలు ఉంటాయి. మండల స్థాయి పోటీలు 26.05.2015న, డివిజన్ స్థాయి పోటీలు 29.05.2017న మరియు జిల్లా స్థాయి పోటీలు 31.05.2017న నిర్వహించాలి. జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసీల్దార్లు, మండల విద్యాధికారులు మరియు సిడిపిఓలు మండల స్థాయిలో నిర్వహించే పోటీలకు ఏర్పాట్లు చేయాలి. డివిజన్ స్థాయిలో నిర్వహించే పోటీలకు సంబంధిత ఆర్డిఓలు ఏర్పాట్లు చేయాలి.

## X. అమరవీరుల కుటుంబ సభ్యుల సన్మాన కమిటీ :

| | |
|---|---|
| ఛైర్మన్ | జిల్లా రెవిన్యూ అధికారి |
| సభ్యులు | సిఈఓ, జిల్లా పరిషత్, |
| | ఆర్డిఓ, నల్లగొండ, |
| | డిఎస్పి, నల్లగొండ, |
| | అందరు ఆర్డిఓ కార్యాలయ డిఏఓలు, |
| | కార్యనిర్వాహక ఇంజనీరు, సర్వశిక్షా అభియాన్, |
| | అందరు తహసీల్దార్లు. |

జిల్లాలో గుర్తించిన అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించుటకు వారిని 02.06.2017న జిల్లా కేంద్రానికి ఉదయం 8.00 గంటలకు తీసుకువచ్చేలా ఏర్పాట్లు చేయాలి. వారిని ఉదయం 8.30 గంటలకు క్లాక్ టవర్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించటానికి మరియు వారిని సన్మానించుటకు తగిన ఏర్పాట్లు చేయాలి. ఆర్డిఓ నల్లగొండ గారు అమరవీరుల కుటుంబాలకు కూర్చొనుటకు ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక ఎంక్లోజర్ ఏర్పాటు చేయాలి.

## XI. రక్తదాన శిబిరాల నిర్వహణ కమిటీ :

| | |
|---|---|
| ఛైర్మన్ | శ్రీ గోలి అమరేందర్ రెడ్డి, ఛైర్మన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ. |
| సభ్యులు | డిఎం&హెచ్ఓ , |
| | డిసిహెచ్ఎస్, |
| | జిల్లా కేంద్రాసుపత్రి సూపరింటెండెంట్, |
| | సిఈఓ, స్టెప్, |
| | జిల్లాలోని అందరు రెవిన్యూ డివిజన్ అధికారులు |

జిల్లాలోని నల్లగొండ రెడ్ క్రాస్ భవనం మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలి. ప్రతి శిబిరంలో రక్తదానం చేసే సభ్యుల సంఖ్యను తెలియజేయాలి.

XII. బాణాసంచా నిర్వహణ కమిటీ :

| | |
|---|---|
| ఛైర్మన్ | రెవిన్యూ డివిజన్ అధికారి, నల్లగొండ |
| సభ్యులు | డిఎస్పి, నల్లగొండ, |
| | జిల్లా అగ్నిమాపక అధికారి, |
| | తహసీల్దారు, నల్లగొండ, |
| | డిపిఆర్ఓ |

02.06.2017 సాయంత్రం ఎన్‌జి కళాశాలలో నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం ఆహ్లాదం కలిగించే విధంగా బాణాసంచా కాల్పులతో ఆకాశంలో హరివిల్లులు సృష్టించేలా కార్యక్రమాన్ని నిర్వహించాలి.

**XIII: ముఖ్య ప్రణాళిక అధికారి :**

- తేది: 29.05.2017 లోగా గౌరవ జిల్లా మంత్రి గారి ఉపన్యాసమును తయారుచేయవలెను.
- అందరూ సంక్షేమ/అభివృద్ధి సంబందిత అదికారులు వారియొక్క అభివృద్ధి\సంక్షేమ కార్యక్రమములు మరియు వాటి నిధుల ఉపయోగములు గురించి నివేదికలు తయారు చేసి తేది:22.5.2017 లోగా ముఖ్య ప్రణాళిక అధికారి గారికి అందజేయవలెను.

పైన తెలిపిన కమిటీల ఛైర్మన్లు, కమిటీ సభ్యులు తేది 15.05.2017న సమయము: 5.00 గంటలకు జిల్లా కలెక్టరు వారి కార్యాలయంలో జరుగు సమావేశమునకు తప్పనిసరిగా కావలసినదిగా కోరడమైనది.

సం/-.డా||గౌరవ్ ఉప్పల్, ఐ.ఏ.యస్.
జిల్లా కలెక్టరు,
నల్లగొండ.

//అనుమతితో//

జిల్లా రెవిన్యూ అధికారి,
నల్లగొండ.

దీని ప్రతి సంబందిత అధికారులకు తగు చర్యల నిమిత్తము.